30.08.18

## డిఆర్‌డబ్ల్యూ కళాశాలలో జాతీయ వర్క్‌షాపు

గూడూరులోని డిఆర్‌డబ్ల్యూ కళాశాలలో జువాలజీ విభాగం ఆధ్వర్యంలో ఈ నెల 29, 30వ తేదిలలో Assemble and usage of Fold scope అనే వినూత్న అంశం పై జాతీయ వర్క్ షాపును నిర్వహించినట్లు ప్రిన్సిపల్ డాక్టర్ వి. భారతలక్ష్మి గారు తెలిపారు. ఈ సందర్భంగా గురువారం జరిగిన ముగింపు సమావేశంలో ప్రిన్సిపల్ డాక్టర్ వి. భారతలక్ష్మి గారు మాట్లాడుతూ విద్యార్థినులకు ఉపయోగకరమైన కార్యక్రమాలు తమ కళాశాల ప్రోత్సహిస్తుందని వాటిని ఉపయోగించుకొని శాస్త్రీయత దిశగా ముందుగా సాగాలన్నారు. ముఖ్యఅతిగా విచ్చేసిన అస్సాం సెంట్రల్ యూనివర్సిటీ లైఫ్ సైన్స్ విభాగం సహాయ ఆచార్యులు డాక్టర్ పి. విజయభాస్కర్‌రెడ్డి గారు పాల్గొని మాట్లాడుతూ విద్యార్థినులు సైన్సు పట్ల మక్కువ పెంచుకోవాలన్నారు. అనంతరం అధ్యాపకులు మరియు విద్యార్థినులకు వర్కషాపు పై శిక్షణ ఇచ్చారు. వీఎస్‌యూ సహాయ ఆచార్యులు డాక్టర్ సి. కిరణ్మయి గారు మాట్లాడుతూ సైన్సు అండ్ టెక్నాలజిని మరింత చేరువ అయ్యేందుకు ఈ వర్క్‌షాపు ఎంతో ఉపయోగపడుతందన్నారు. ఈ కార్యక్రమంలో వర్క్‌షాపు కో-ఆర్గనైజింగ్ సెక్రటరీ, జువాలజీ విభాధిపతి డాక్టర్ ఎం. భవానిగారు, అధ్యాపకులు, అధ్యాపకేతర బృందం, విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

ఫోటో– మాట్లాడుతున్న సహాయ ఆచార్యులు డాక్టర్ పి. విజయభాస్కర్‌రెడ్డి గారు




